ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:12.05.2025 సమయం:18.20 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రాత్రి 8 గంటలకు దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.
2. భారత్ పోరు ఉగ్రవాదులపైన, వారికి మద్దతుగా ఉన్న మౌలిక సదుపాయాల పైన మాత్రమేనని పాకిస్తాన్ సైన్యంపై కాదని వైమానిక దళ కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఎ.కె. భారతి స్పష్టం చేశారు.
3. సరిహద్దు ప్రాంతాల నుంచి కొత్త ఢిల్లీలోని తెలంగాణ భవన్ కు చేరుకుని రాష్ట్రానికి తిరిగి వస్తున్న వారికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది.
4. హైదరాబాద్ లో సొనాట సాఫ్ట్ వేర్ క్యాంపస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు.

---------------------------------

**PM-ADDRESS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రాత్రి 8 గంటలకు దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధానమంత్రి ప్రసంగించడం ఇదే మొదటిసారి. ఈ మధ్యాహ్నం కొత్త ఢిల్లీలోని తమ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్

సింగ్, విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్, జైశంకర్, జాతీ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ దళాల ప్రధాన అధికారి అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు, సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

----------------------------

**ప్రకటన**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న దృష్ట్యా ఈ రాత్రి 8 గంటల 20 నిమిషాలకు ప్రసారం కావాల్సిన వార్తలు రాత్రి 7 గంటల 45 నిమిషాలకు ప్రసారం అవుతాయి.

**DESK**

------------------------

**DEFENCE BRIEFING**

భారత్ పోరు ఉగ్రవాదులపైన వారికి ఆశ్రయంగా ఉన్న మౌలిక సదుపాయాల పైన మాత్రమేనని పాకిస్తాన్ సైన్యంపై కాదని వైమానిక దళ కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఎ.కె. భారతి స్పష్టం చేశారు. అయితే పాకిస్తాన్ సైన్యం జోక్యం చేసుకుని ఉగ్రవాదులకు దన్నుగా నిలిచిందని, అందువల్ల భారత్ సైన్యం స్పందించవలసి వచ్చిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ పై ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ..ఆపరేషన్ లో పాక్ పౌరులకు, సైనిక వ్యవస్థకు నష్టాన్ని తగ్గించేందుకు భారత సైన్యం చేసిన కృషిని గురించి ఎయిర్ మార్షల్ వివరించారు. భారత సైన్యం, నౌకా దళం, వైమానిక దళాలకు చెందిన సమగ్ర రక్షణ వ్యవస్థలను పలు అంచెలుగా మోహరించిన విధానాన్ని గురించి వివరించారు. పటిష్టమైన

వైమానిక దళ రక్షణ వ్యవస్థలో బహుళ విధాలైన ఏడీ సెన్సార్లు, ఆయుధ వ్యవస్థలున్నాయని ఎయిర్ మార్షల్ ఏ.కె. భారతీ వివరించారు.

--------------- **బైట్ ఏ. కె. భారతి** ---------------

శత్రువుకు చెందిన డ్రోన్లను, యుద్ధ విమానాలను, క్షిపణులను ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ద్వారా అడ్డుకుని మన దేశం వైపు నష్టాలను కనీస స్థాయికి తగ్గించేందుకు చేసిన కృషిని గురించి సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్,లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చెప్తూ తాము ముందస్తుగా పూర్తి సన్నద్ధతను సంతరించుకున్నామని తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల రాత్రి వేళ పాకిస్తాన్ వైమానిక దళం మన వైమానిక స్థావరాల పైన లాజిస్టిక్ ఇంస్టలేషన్స్ పైన దాడికి పూనుకున్నప్పుడు బహుళ అంచెల డ్రోన్ వ్యతిరేక చర్యలు వైమానిక రక్షణ గ్రిడ్ ద్వారా అడ్డుకున్నామని చెప్పారు.

---- **బైట్ రాజీవ్ ఘాయ్** ------

**NSD**

------------------------

**RESUME**

భారత్, పాకిస్తాన్ మధ్య గత వారం ఉద్రిక్తతల నేపథ్యంలో నిలిపివేసిన విమాన సర్వీసులను తిరిగి పునరుద్ధరించినట్లు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ తెలిపింది. ఉద్రిక్తతల కారణంగా ఈ నెల 15 వరకు 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రయాణికులు ఎయిర్ లైన్స్ సంస్థలతోను, వాటి వెబ్ సైట్ల ద్వారా విమానాల రాకపోకల గురించి తెలుసుకోవచ్చని సూచించింది.

**NSD**

------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**REVIEW**

అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య వ్యవస్థ సంసిద్ధతపై ఈ రోజు సచివాలయంలో ఒక సమీక్ష సమావేశం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు అధ్యక్షత వహించారు. ఆసుపత్రుల్లో మందులు, రక్తం పరికరాలు మొదలైన వాటి లభ్యతపై సమీక్షించారు. వైద్యపరమైన అత్యవసర సమయాల్లో అందే కాల్స్ కు స్పందించి సంబంధిత విభాగాలను అప్రమత్తం చేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని భావించారు.

**PN**

---------------------

**TELANGANA BHAVAN**

సరిహద్దు ప్రాంతాల నుంచి కొత్త ఢిల్లీలోని తెలంగాణ భవన్ కు చేరుకుని రాష్ట్రానికి తిరిగి వస్తున్న వారికి ప్రభుత్వం తగిన సహాయాన్ని అందిస్తున్నది. ఇప్పటివరకు 102 మంది తెలంగాణ భవన్ కు చేరుకున్నారు. వారిలో 56 మంది జమ్ము కశ్మీర్ నుంచి, 106 పంజాబ్ నుంచి వచ్చినవారు. వారిలో 130 మందికి ప్రభుత్వం తగిన

సహాయం అందించగా స్వస్థలాలకు చేరుకున్నారు. మిగతా వారికి తెలంగాణ భవన్ లో ఆశ్రయం కల్పిస్తున్నారు. వీలును బట్టి స్వస్థలాలకు వెళ్తారు. రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ సహాయ చర్యలను ఏర్పాట్లను సమీక్షించి విద్యార్థులతో మాట్లాడారు. అవసరమైనంత కాలం తెలంగాణ భవన్ లో ఉండవచ్చునని, పూర్తి సహకారం అందిస్తామని వారికి హామి ఇచ్చారు.

**MSL**

------------------------

**CM**

హైదరాబాద్ లో నొనాట సాఫ్ట్ వేర్ క్యాంపస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐ డేటా కేంద్రాలకు, తయారీ రంగానికి హైదరాబాద్ ముఖ్య కేంద్రంగా మారిందని తెలిపారు. 3 లక్షల కోట్ల రూపాయల కొత్త పెట్టుబడులను తెచ్చామని వీటి ద్వారా లక్ష ఉద్యోగాల కల్పన ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, సంక్షేమం రాష్ట్రంలో సమానంగా పురోగమిస్తున్నాయని రేవంత్ రెడ్డి చెప్పారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఆవిర్భవించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**MSL**

------------------------------

**BHATTI**

వనరులు సమీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఈ రోజు సచివాలయంలో జరిగింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే వాణిజ్య పన్నుల ఆదాయంలో ఆరు శాతం పెరుగుదల సానుకూల పరిణామమని భట్టి విక్రమార్క తెలిపారు. అబ్కారీ శాఖలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖలో కొత్తగా ప్రవేశపెట్టిన ఆటోమెటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ సిస్టమ్ ను వివిధ శాఖల్లో అమలు పరిచి విస్తృతంగా తనిఖీలు చేయవచ్చునని మంత్రులు తెలిపారు.

**MSL**

-----------------------------

**GOVERNOR**

పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన రాజ్ భవన్ పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ రోజు ముచ్చటించారు. ఈ సంవత్సరం పదో తరగతిలో పాఠశాల 97 శాతం ఉత్తీర్ణతను సాధించింది. 574 మార్కులతో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన హాసినిని, 500 మార్కులు సాధించిన మరో 21 మంది విద్యార్థులను గవర్నర్ సత్కరించారు. గవర్నర్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రాజ్ భవన్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**PN**

-------------------------

**REGISTRATION**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో తీసుకొచ్చిన స్లాట్ విధానం నేటి నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి వచ్చింది. స్లాట్ విధానాన్ని గత నెల 10 నుంచి 22 చోట్ల పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. స్లాట్ విధానంలో రోజుకు 45 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా పరిమితి విధించారు. పెద్ద కార్యాలయాల్లో ఈ సంఖ్యకు రెండితలకుపైగా డిమాండ్ ఉండటంతో అదనంగా ఒక్కో సబ్ రిజిస్ట్రార్ ను, సిబ్బందిని నియమిస్తున్నారు. దీనికి తోడు సమీప ప్రాంతాల్లో ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల విలీనం కూడా చేపట్టారు. పైలట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే హైదరాబాద్‌లోని చంపాపేట్, సరూర్‌నగర్ కార్యాలయాలను ఏకీకృతం చేశారు. షాద్‌నగర్, ఫరూక్‌నగర్, సిద్ధిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ కార్యాలయాల్లో కొత్తగా ఏకీకృత సేవలు విలీనం చేయనున్నారు. స్లాట్ నమోదు చేసుకుంటే రద్దీని బట్టి ఏ కార్యాలయానికి వెళ్లాలో వినియోగదారులకు కంప్యూటర్ ద్వారా సమాచారం పంపుతారు.

**DESK**

--------------------------

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 12th MAY, 2025**
**JNR: MGL**
**PAGE NO: 01**

**TELANGANA BHAVAN**:

The Telangana Government continues to provide comprehensive relief and support to citizens returning from border areas through the Telangana

Bhawan in New Delhi. As of now, a total of 162 persons have arrived at Telangana Bhawan. This includes 56 individuals from various institutions in Jammu & Kashmir and 106 from Punjab. Out of these, 130 persons have already departed for their respective hometowns after receiving necessary assistance. The remaining individuals are being accommodated at Telangana Bhawan and will leave in due course. The Resident Commissioner, Dr. Gaurav Uppal, today personally reviewed the arrangements and interacted with the students. Dr. Uppal assured full cooperation from the Telangana Government and encouraged them to stay at Telangana Bhawan as long as required. (MSL)---10

**KAVITHA**:

Bharat Rashtra Samithi (BRS) MLC K Kavitha accused the Telangana government of planning to convert the Telangana Industrial Infrastructure Corporation (TGIIC) into a public company. Addressing Media in Hyderabad, Kavitha alleged that the Congress government plans to mortgage 1.75 lakh acres of land belonging to the TGIIC. The government issued GO 12 on April 15, authorising the change in TGIIC's status from a private limited company to a public limited entity. The move is meant to facilitate larger borrowings by enabling access to capital markets through bonds, debentures, or even a potential IPO. The MLC displayed the government order accusing the Congress government of mortgaging Telangana lands on the stock exchange to raise massive loans. She demanded the immediate withdrawal of the GO, questioning the secrecy behind the move. Kavitha further reminded the state government that it

had borrowed over Rs 1.8 lakh crore in just 16 months, with no major welfare scheme fully implemented.(DESK)---13

--23

**<u>KOHLI</u>**:

Indian cricket legend, batting superstar Virat Kohli has announced his retirement from Test cricket. The announcement came shortly after India's latest Test series, bringing the curtain down on a glorious red-ball career that spanned over a decade. Kohli, who made his Test debut in 2011, played 123 matches in his career, scoring 9,230 runs. This includes 30 centuries and 31 half-centuries. Known for his aggressive batting style and unmatched intensity, he also led India to historic overseas wins and held the captaincy from 2014 to 2022. He has already retired from T20s. From now, he will only play One Day Internationals (ODIs). (NSD)-8

**<u>TIMS</u>**:

The Telangana Institute of Medical Sciences (TIMS) at Sanathnagar in Hyderabad is likely to be inaugurated on June 2. The construction of TIMS Sanathnagar got delayed though it should have been inaugurated last year. The Roads and Building Department is now racing against time to complete the remaining works and make the Institute ready for inauguration. The BRS government had commenced the construction of TIMS Hospitals at Warangal, Alwal, LB Nagar and Sanathnagar apart from launching expansion works at NIMS. The objective was to decentralise government hospital services in Greater Hyderabad and reduce the burden on NIMS and the Osmania, Gandhi hospitals. The Sanathnagar hospital is coming up

in an area over 53 acres and the project is being taken up at a cost of Rs 882 crore. Though the construction of TIMS hospitals at LB Nagar, Sanathnagar and Alwal was to be completed a year ago, things got delayed for different reasons, including a fund crunch. Roads and Building Minister Komatireddy Venkat Reddy had assured that the TIMS hospital at LB Nagar and Alwal would be ready by December 2025. (DESK)—14

---45

**DEFENCE BRIEFING**:

Director General Air Operations, Air Marshal AK Bharti today stressed that India's fight was with terrorists and their support infrastructure and not with Pakistan military. He said it is a pity that the Pakistan military chose to intervene and bat for the terrorists which compelled Indian Armed Forces to respond in kind. Briefing the media in Delhi on Operation Sindoor, Air Marshal Bharti gave details about how Indian Forces minimised damage to both civilian and military infrastructure of the country during Operation Sindoor. He spoke about the layered and integrated air defence systems put in place by the Indian Armed Forces, which includes the assets of the Indian army and Indian Navy, in addition to air defence assets of IAF. DGAO said this robust Air Defence, AD system comprises of a large variety of multi layered AD sensors and weapons systems.

**(BYTE-AK BHARTI)**

Giving an overview of how air defence systems thwarted enemy drones, fighter aircraft, and missiles which resulted in minimal losses on the Indian side, Director General Military Operations, Lt General Rajiv Ghai said they were well prepared in advance. He said whenever the Pakistani air force

tried to target Indian airfields and logistic installations during the night of 9 and 10 May, they were deterred by a multilayered counter drone and air defence grid. (BYTE-RAJIV GHAI) (NSD)-- ---17

**GOVERNOR:**

The Governor of Telangana, S Jishnu Dev Varma, interacted with SSC toppers and teachers of Raj Bhavan School at Raj Bhavan today. The school recorded a 97% pass percentage in the SSC exams this year. The Governor felicitated Kum. Hasini, who secured the top rank in the district with 574 marks, along with 21 other students who scored over 500 marks. The event was attended by Principal Secretary to the Governor, Sri M. Dana Kishore, IAS, faculty of the school, and Raj Bhavan officials. (PN)---6

**REGISTRATION**:

As part of ongoing reforms to modernise property registrations, the Telangana government expands its slot booking system to 25 more Sub-Registrar Offices starting from today. This move is aimed at making the process faster, more efficient, and citizen-friendly. Announcing the expansion, Revenue, Housing, Information and Public Relations Minister Ponguleti Srinivas Reddy said the slot booking system had already been successfully piloted in 22 offices since April 10. The government now plans to implement the system in all 144 Sub-Registrar Offices across the state by the end of June. The Minister said that the days of citizens waiting for hours under trees at registration offices are over, thanks to the digitisation efforts. The slot booking system allows buyers and sellers to fix appointments and avoid long queues. (DESK)--11

**REVIEW:**

A review meeting is conducted today on Health System Preparedness in Emergency in the Secretariat. The meeting was chaired by Dr. Christina Z Chongthu, Secretary to Government, HM&FW department. The preparedness of hospitals in terms of availability of drugs, reagents, consumables, blood etc has been reviewed in the meeting. It was suggested to setup Control rooms at State Headquarters and also at district level to receive calls and alert the concerned in case of medical emergencies.(PN)---6

**PM-ADDRESS:**

Prime Minister Narendra Modi will address the nation at 8 this evening. This is the first time the Prime Minister will be speaking after Operation Sindoor. Earlier this afternoon, Prime Minister Narendra Modi chaired a high-level meeting at his residence in New Delhi. Union Defence Minister Rajnath Singh, External Affairs Minister Dr. S Jaishankar, National Security Advisor Ajit Doval, Chief of Defence Staff General Anil Chauhan, Chiefs of the three Armed Forces, and several senior officials attended the meeting. (NSD)---6

**BHATTI:**

Deputy Chief Minister Bhatti Vikramarka chaired a meeting of the Cabinet Sub-Committee on Resource Mobilization at the Secretariat. Ministers Uttam Kumar Reddy, Duddilla Sridhar Babu, and Jupally Krishna Rao, who are members of the committee, participated in the meeting. Bhatti Vikramarka stated that compared to the previous year, the Commercial Taxes Department recorded an overall 6% growth, which he described as a positive development. He directed officials to identify and rectify any

revenue leakages in the Excise Department to enhance income. Regarding the Transport Department, the ministers directed that the newly introduced Automatic Number Plate Recognition (ANPR) system be widely implemented across various departments to conduct large-scale inspections. (MSL)-10

**CM:**

Chief Minister Revanth Reddy inaugurated the Sonata Software campus in Hyderabad. Speaking on the occasion, he said Hyderabad has become a hub for AI data centers and the manufacturing sector. He announced that new investments worth ₹3 lakh crore have been attracted, creating over one lakh jobs. The Chief Minister stated that the government is planning to host more world-class events and explained that development, investments, employment generation, and welfare are progressing in a balanced manner in the state. He sought everyone's cooperation in transforming the state into a trillion-dollar economy. Legislative Council Chairman Gutha Sukhender Reddy, Minister Sridhar Babu, and others participated in the event.(MSL)--10

**RESUME**: Thirty two airports which were temporarily closed for civil Aircraft operation have been opened now with immediate effect following the ceasefire between India and Pakistan. Earlier these 32 airports were closed for civil Aircraft operation till 15th of this month. In a statement, Airports Authority of India has recommended travellers to check flight status directly with Airlines and monitor Airlines' websites for regular updates. NSD

**WEATHER**: Thunderstorm accompanied by lightning and gusty winds with speed ranging from 30- 660 kmph is likely to occur at isolated places in Telangana during the next five days, the Meteorological Centre said that the highest maximum temperature of 41.4 degrees Celsius was recorded at Khammam in Telangana, the report added. Rain will occur at several districts including Hyderabad likely this evening. It also said that temperatures may be reduced to 3 degrees during the next 4 days. DESK

**HEADLINES**

1. Prime Minister Narendra Modi will address the Nation at 8 pm tonight
2. Director General Air Operations Air Marshal AK Bharti made it clear that India fight was with terrorist and their support infrastructure only but not with Pakistan military
3. Telangana Government continues to provide comprehensive relief and support to citizens returning from border areas through the Telangana Bhawan in New Delhi
4. Chief Minister Revanth Reddy said Hyderabad has become a hub for AI data centres and manufacturing sector

**ORDER-** PM ADDRESS-DEFENCE BRIEFING (**BYTES**)-RESUME- REVIEW - TELANGANA BHAWAN------BREAK----CM-BHATTI-GOVERNOR-REGISTRATION-KOHLI-WEATHERTIMS- --OTHER ITEMS IF ANY...